# గీతోపదేశం

వేళ్ళపల్లి వెంకట లక్ష్మీనారాయణ



రాత్రి తొమ్మిది గంటలయ్యింది. రైలేదో స్టేషన్లో ఆగింది. గోపాల్రావు కిటికీలోంచి బయటకు చూశాడు. ప్లాట్‌ఫారం అంతా యెన్నికలముందు దేశం వుండే పరిస్థితిలావుంది. అందరూ యేమేమిటో మాట్లాడేస్తున్నారు. వోటు కొచ్చినట్టు నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారు. ఇంత గొడవగావున్నా గీత లేవలేదేమిటా అని గీతవంక చూశాడు. గీత నిద్దరపోతోంది. నిజంగా నిద్దర పోవటంల్లేదు. అభినయిస్తోందని కనిపెట్టాడు గోపాల్రావు. కిటికీమీద తలపెట్టి గోపాల్రావు కుడిచేతి అరచేతిలో తన యెడమ చెయ్యుంచి ఆ కిటికీమీదో తలగడా వుంచింది. ఆ తలగడా గోపాల్రావుకి లభించిన విజయానికి చిహ్నం.

రాత్రి తొమ్మిదవ్వంగాన నిద్దురగా సూచిస్తూ కళ్ళు సగంమూసి నోటికి చెయ్యడ్డం వుంచి ఆవలిస్తూ 'నిద్దరొస్తోంది' అంది గీత.

'నిద్దరపో' అని కిటికీవేపు దిండుంచాడు గోపాల్రావు.

'ఛీ... ఏం మనుషులు!... పోడు' అంటూ గోపాల్రావంక చూసి దిండు గోపాల్రావు వొళ్ళోకి గిరాటేసింది.

'నాకు పాటర్రావుగాని... ఆ భర్తని 'పోడు' అని అనకూడదు 'పోండి' అనాలి. నువ్వు ఫలానా నవల చదివావా యేం కొంపదీసి' అన్నాడు. తనివ్వ దలచుకున్న వుపదేశానికి వుపోద్ఘాతం మొదలెట్టాడని తెలుసుకున్న గీత ఆ విషయం మీద మాట్లాడకుండా—

'మీ వొళ్ళో దిండుమీద పడుకుంటాను' అంది కింది పెదవిని మునిపంటితో నొక్కి పక్కబుగ్గమీద సొట్ట పడేలా నవ్వుతూ.

'మరలా చెప్పనేం ... అలాగే పడుకో' అనబోయాడు గోపాల్రావు.

గీత అలా నవ్వితే పరవశించి పోతాడు గోపాల్రావు. పరపంచలో నివశించేందుక్కూడా సిద్ధం. అందుకే మూణ్ణిద్దర్లొచ్చినవాడు యేడెనిమిది నిద్దర్లు చేశాడు అత్తారింట్లో. ఉన్న ఆ కొన్ని రోజులు గీత సాన్నిధ్యంలోనే గడిపాడు గోపాల్రావు.

గడుసు ముసలమ్మలు గుసగుసలాడుతూ—

'మీ అల్లుడు బయటకేరాడేమిటమ్మా!? మీ అమ్మాయి కొంగున ముడేసుకుందాయేం' అన్నారు.

గడుసుదనం చిన్నప్పుడో, యెప్పుడో గడగడా తాగేసినా గడపలు దాటలేనవి చెప్పుకునే వో ముసలావిడ బజార్లన్నీ నడిచి మరీవచ్చి, పరామర్శిస్తూ, తక్కువ స్థాయిలో చెప్పే వుద్దేశ్యంతో బజారు మీద వెళ్ళేవాళ్ళందరినీ లోపలికి తొంగి చూసేలా చేసి—

'మీ అల్లుడు, కూతురూ యిరవై నాలుగు గంటలూ బయటకు రారేమిటమ్మా?' అంది.

కొందరు ముసలమ్మలు మామూలుగా మాట్లాడేటప్పుడు కంటె రహస్యం చెప్పేటప్పుడు 'రహస్యం' అంటూనే దండోరా వేస్తున్నట్టు మాట్లాడ్తారు. గోపాల్రావు మండిపడి మంచంమీద కూర్చున్నాడు. 'మండిపడేవాడు కూర్చోకూడదు. నిలబడాలి' అన్న ఆర్యోక్తి గుర్తుకొచ్చి నిలబడ్డామను

కున్నాడు గాని వాళ్ళో పడుకుని పత్రిక తాపీగా చదివి వినిపిస్తున్నది గీత. విని పిస్తూ గోపాలావు అర్జెంటుగా లేవ టంతో—గీత

'పోనీ లేవ్వద్దురూ ...' అనింకా గీత యేదో చెప్పబోతుంటే.

'నేను లేద్దామనే అనుకుంటున్నాను. నువ్వే వాళ్ళో పడుకుని లేవ నివ్వటం లేదు. అదిసరే ... నాకు గుర్తుకొచ్చిన ఆర్భ్యాక్సి సంగతి నీ కెలా తెలిసింది?' అన్నాడు.

'అదిగాదండి...ఆవిడ రహస్యంగా చెబితే మీరేమిటో రాద్ధాంతం చేస్తా రేమిటి? పోనియండి' అంది.

'ఆవిడ రహస్యం మండినట్లుంది'

'ఆవిడ రహస్యం మండదు. ఆవిడ రహస్యాన్ని వండి తనే తయారేస్తుంది' అంది నవ్వుతూ.

'నవ్వకు...యేదో విట్టు వేద్దామనా మాటల్ని పట్టుకొచ్చి వాక్యాలు కట్టు కొస్తున్నావ్' అన్నాడు చిరుకోపం ప్రదర్శిస్తూ.

'మీరుమాత్రం...'అంది గీత.

'నేను మామూలుగానే మాట్లాడాను. 'సింటెన్స్ కన్స్ట్రక్షన్' అన్న ఆంగ్ల పదాల్ని ఆంధ్రీకరించాను'

'అబ్బ...కాస్త మామూలుగా మాట్లా డండి'

'నేను మామూలుగానే మాట్లాడ్తున్నాను గానీ, నువ్వు మాట్లా డకు. మీ అమ్మేదో అంటోంది.'

గోపాలావత్తగారు మునలావిడకు సమాధానంయిస్తూ—'అల్లుడూ, పిల్లా బయటకు రానే లేదంటారా? రేపు చూద్దురు గానిలెండి...మూణ్ణాద్దర్ల కొచ్చాడు కదూ, అందుకని నిద్దరో తున్నాడు' అంది,

'ఏమిటే...మీ అమ్మకి మరీ మర్యాదేం తెలీదు. అల్లుడి గురించి అట్టాగేనా మాట్టాడేది' అన్నాడు గోపాలావు చాలా కోపంగా.

'ఏమిటీ అబ్బాయికి మాట్లాడ్తే కోపం వస్తుంది. ఎవరు మాట్లాడినా, యేం మాట్లాడినా కోపం వస్తోంది' అని కొంచెం భయంవేసింది గీతకి—

'ప్రస్తావనికి అలా అంటారేమిటండి... అలా చెప్పకపోతే 'ఏమయ్యా! అబ్బాయ్!' అంటూ ఆ మునలావిడ లోపలి కొచ్చే సేది. పోనీ మా అమ్మ అన్నదాంట్లో యేమన్నా తప్పుంటే నేను క్షమాపణ చెప్పుకుంటాను. క్షమించండి. ఏమండీ! క్షమించరూ?' అంది గీత.

'తెలుగు సినిమామీదికి మనసు పోయిందా యేమిటి? ఇవ్వాళ సినిమా క్కానుకదా అసలు బయటక్కూడా వెళ్ళం; తెల్సిందా?' అన్నాడు,

క్రింది పెదవిని పంటితో నొక్కిపెట్టి నవ్వింది గీత. బుగ్గన సొట్టపడింది. కొందరికి కొంచెం నవ్వగానే సొట్టపడు తుంది. కానీ గీతకి పెదవుల్ని చెవుల్దాకా సాగదీస్తే గానీ సొట్టపడదు. అయినా గోపాలావుకి చాలా చాలా అందంగా కని పించింది. అలాగే గీత ముఖంలోకి చూస్తూ కూర్చున్నాడు.

'అలాగేవుండు; చాలా బాగున్నావ్' అన్నాడు గోపాలావు.

'అబ్బ ... మరీ అంతసేపు చూడ కండి...సినిమాలో అయితే హీరో అలా చూడంగానే హీరోయిన్ చెంగు చెంగున యెగురుతూ దూరంగా వెళ్ళి పాటందు కుంటుంది. ఈ రూం చిన్నది, అదీగాక నాకు పాట్టం రాదుకూడాను.'

'అలా బుగ్గన సొట్టపడితే చాలా అందంగా వుంటావ్' అన్నా ఖరాస్నైనా గోపాలావుని యే విషయానికయినా వొప్పించడానికి అస్త్రం వుపయోగిస్తోంది గీత. పదిరోజుల్నుంచి యిదే వరస.

కానీ యిలా తన వాళ్ళో పడుకుంటా నికి మాత్రం, గోపాలావొప్పుకోలేదు.

'హనీ మూన్‌కి బయల్దేరినా మీకో సరదా లేదు' అంది గీత.

'హనీ మూన్ అయితేమాత్రం? ఇది థర్డుక్లాసు పెట్టె, పైగా అన్ రిజ ర్వడ్. ఆ మాత్రం తెలుసుకో నక్కర్లా?'

'అంతేలెండి ... నేనేం చెప్పినా మీరు వినరు' అంది కిటికీలోంచి బయటకు చూస్తూ.

'అదేం మాట? నువ్వు చెప్పినట్టు నేను వినడం యేమిటి ... నేను చెప్పి నట్టు నువ్వు వినాలి' అని వుపదేశం మొదలెడ్దామనుకున్నాడు.

పెళ్ళయిన వెంటనే భార్యకి యేలా ప్రవర్తించాలో నేర్పాలన్నది వైవాహిక జీవితం మొదలు పెట్టంగానే గోపాలావు మొదటగా చేద్దామనుకున్న పని. అసలిలా భార్యలకి వుపదేశాలు చెయ్యకపోతే లాభం లేదని సుబ్బారావున్చూసి తెలుసుకున్నాడు. సుబ్బారావుకున్న రెండుగుణాలు చూస్తే గోపాలావుకి చికాకు. సుబ్బారావు పెళ్ళాం చేతిలో కీలుబొమ్మ. తనంతట తనే



కాని చెయ్యడూ. పెళ్లాం ఆడమన్ని ట్టాడ్తాడంటూ అందరూ. కానీ సుబ్బారావు ఆడుతూండగా యెవ్వరూ ఎప్పుడూ చూళ్లేదు. చీట్లపేక ఆడేందుక్కూడా ఆవిడెప్పుడూ సుబ్బారావుని పంపదు. బజారుకి పనిమీద పంపిస్తుంది, అంతే. అయినా సుబ్బారావుకి ఆవిడ ఆడించినట్లాడ్తాడన్న పేరొచ్చిందెందుకో మరి! సుబ్బారావుని చూస్తే గోపాల్రావు కందుకే అసహ్యం.

'పెళ్లాన్ని చూసి భయపడ్తా డేమిటి? నాకు రేపు పెళ్ళయ్యాక చెవుతాను. నన్ను చూసయినా నేర్చుకుంటా డేమో' అని అనుకునేవాడు గోపాల్రావు ఆరోజుల్లో.

సుబ్బారావులో గోపాల్రావుకి నచ్చని విషయం యింకోటుంది. సుబ్బారావు యేవన్నా ఫంక్షన్లకిగానీ, సినిమాలకుగానీ వెళ్లినప్పుడు చూడాలి! మెయిన్‌గేటు దగ్గిర నిలబడి కార్లల్లో వచ్చే ప్రతి వాళ్లకీ దండం పెడ్తాడు. తిరిగి దండం పెట్టించుకుంటాడు. కారో అరఫర్లాంగు దూరంలో వుండగానే సుబ్బారావు దండం పెట్టటం మొదలెడ్తాడు.

'ఒరేయ్ సుబ్బారావ్! అంత దూరంలో వున్న కార్లోని వాళ్లని యెలా గుర్తుపట్టావ్‌రా' అనడిగితే, వో వెధవ నవ్వు నవ్వి —

# గీతోపదేశం

'కార్లో వచ్చేవాళ్లని గుర్తుపట్టక్కర్లేదు; వాళ్లు తెలిసున్నవాళ్లూ అవక్కర్లేదు. ఇప్పుడో దండం పారేస్తే మళ్లీ వొచ్చే ఫంక్షనుకి వాళ్లే తెలుస్తారు. ఏమంటావ్?' అన్నాడు.

'హారి నీ దుంపతెగ ... నిజంగానేనా? నవ్వుతూ అంటున్నావా?' అనడిగితే సుబ్బారావేం మాట్లాళ్లేదు. కానీ అతగాడ్చెప్పిందే నిజం అని తేలింది. కార్లల్లో వచ్చే వాళ్లందరూ తెలిసినట్టు చుట్టుపక్కలవాళ్లకి తెలియజేయాలన్నది సుబ్బారావు ముఖ్యాశయం. అందుకే ప్రతి కారుకీ దండం పెడుతూ వుంటాడు. అంతే కాదు. కారునిబట్టి దండం యెంతసేపు పెట్టాలన్నదీ, యెంతసేపు నవ్వాలన్నదీ నిర్ణయిస్తాడు సుబ్బారావు. ఒకరోజా నెప్పుడో రవీంద్రభారతి దగ్గిర నిలబడి దండం పెడ్తూ కనిపించాడు సుబ్బారావ్.

'ఒరేయ్ ... సుబ్బారావ్! కనుచూపు మేరలో కారేం కనిపించటం లేదు. ఏమిటీ సూర్య నమస్కారాలు' అని గోపాల్రావడితే,

'అబ్బే...వచ్చేకారుకి కాదోయ్ దండం పెట్టేది, వెళ్ళినకారుకి. ఇప్పుడే వో పది నిమిషాల క్రితం 'స్మిమత్' కారొకటి వెళ్లిందిలే' అన్నాడు.

సుబ్బారావులోని ఈ రెండు విషయాలు చూస్తే గోపాల్రావుకి కంపర మెత్తినట్టుంటుంది. 'మొదటి విషయంలో యెలా వుండాలో నా పెళ్లయ్యాక నన్ను చూసి నేర్చుకుందువు గానిలే' అని సుబ్బారావుకి సానుభూతి చూపిస్తూ చెప్పాడొకసారి గోపాల్రావు.

పెళ్లయిన పదిరోజుల్నుంచీ 'భార్య యేవిధంగా వుండాలి' అన్నది గీతకు నేర్పాలని గోపాల్రావు ప్రయత్నిస్తున్నాడు. కుదర్టంలేదు. ఈ పదిరోజుల్నుంచీ అత్తారింట్లో కుదర్లేదు. హనీమూన్‌కి వెళ్లినప్పుడు చెప్పెయ్యాలని నిశ్చయించుకున్నాడు. ఇప్పటికే చాలా లేటయ్యిందని రైల్లో యెక్కంగానే మొదలెట్టాడు గోపాల్రావు.

'గీతా! నువ్వు భగవద్గీత చదివావా?' అన్నాడు.

'హయ్యోరామ! హాయిగా హనీమూన్ అంటూ బయల్దేరి భగవద్గీతలూ, రామాయణాలూ యేమిటండీ' అంది నవ్వుతూ.

'భగవద్గీతనలా తీసిపారెయ్యకు. దాన్ని గురించి అయ్యే యెస్ పరీక్షల్లో కూడా అడుగుతున్నారు. తెల్సా.'

'ఆఁ ... అవన్నీ యిప్పుడెందుగ్గానీ, మద్రాసులో మనం యెన్నిరోజా లుందామండి?'

'గీతా! నీ యిష్టం వచ్చినట్టు సంభాషణ మార్చెయ్యకు. నే నడిగినదానికి సమాధానం చెప్పు' కొంచెం బిగ్గరగా అన్నాడు గోపాల్రావు.

భగవద్గీత చదువలేదుగానీ, స్వామి చిన్మయానంద లెక్చర్లు విన్నాను.'

(ఆఁ...అంతే. మగవాడు కొంచెం గట్టిగా వుండాలిగాని ఆడవాళ్లని కంట్రోల్ చెయ్యటం యెంతపని!! ఒరేయ్. సుబ్బారావ్! నువ్వు మొదట్నుంచీ యిట్లా నా మాదిరుంటె యివ్వాళిలా వుండేవాడివి కావుగదా! పూర్ ఫెలో!)

'చిన్మయానంద లెక్చర్లు విన్నావు గదా...యింకేం, మంచిదే. గీతకి ఆయన మంచి భాష్యం చెపుతాడు. ఆఁ ... ఈ విషయం చెప్పు— గీతలో వున్న మెయిన్ పాయింటేమిటి?'

'కూల్‌డ్రింక్సు వాడటు పోతున్నా.





డండి. పిలవండి, దాహం వేస్తోంది.'

'ఏమ్...కూల్‌డ్రింక్స్! ఒక ఫాంటా యివ్వు' అన్నాడు గోపాల్రావు.

'మీరుకూడా తాగండి. మీరు తాగకపోతే నేను తాగను' అని —

'ఒక ఫాంటా, ఒక కొకోకోలా యివ్వు' అంది. కోకోకోలా తను తీసుకుని ఫాంటా గోపాల్రావు కిచ్చింది.

'నేను తాగమన్నది తాగటం కదేమిటి? నిన్ను తాగమంది ఫాంటా, కోకో కోలా కాదు. నే చెప్పినట్టు విను' అందామను కున్నాడుగానీ యెందుకనో మానేసి ఫాంటా తాగేశాడు.

'ఆఁ...యిప్పుడు చెప్పు... భగవద్గీత లోని మెయిన్ పాయింటేమిటి?' అన్నాడు గోపాల్రావు నవ్వుకుని కూర్చుంటూ.

'అబ్బ...పోనిద్దురూ!...దాన్నే పట్టుక్కూర్చున్నా రేమిటి?'

'చెప్పుదూ ... ఫరవాలేదు' నవ్వు - అన్నట్టన్నాడు.

'నేనా తెక్చర్సు సరిగా ఫాలో అవ్వలేదు ఆయన యింగ్లీషు చాలా బాగుంటుంది కదా అని వెళ్ళి వినేదాన్నిగాని భగవద్గీతలో యిష్టం వుండి కాదు.'

'అపచారం గీతా! ఆయన మిషన్ ముఖ్యోద్దేశాన్ని వదిలేసి వ్యాఖ్యకే వెళ్ళి కూర్చుని యింగ్లీషు వినేదానివా!?... సర్లే...పోనీ ఆ విన్నదాంట్లో నీకు మెయిన్ పాయింటుగా యేదనిపించింది?'

'మెయిన్ పాయింటేమిటబ్బా ... ఆ

[illegible]

ఆ పరమేశ్వరుడి కొడిలెయ్యి' అన్నది మెయిన్ పాయింట్. అంటే రేపు మనం యిల్లు తీసుకుని కాపరంపెట్టాక వంట వండాలిగదా నేను. నా కర్తవ్యం నేను చేస్తాను. వంట సరిగా లేకపోతే దానికి బాధ్యురాల్ని నేనుకాదు...ఏమంటారు?

'హోహో! ఈదారి కొచ్చావా? అసలు గీతభావం యిదికాదు...అని యింకేదో చెప్పబోతుండగా గీత కళ్ళు మూసుకుని పడుకోటంతో చెప్పటం మానేశాడు...'

సూట్‌కేస్తీసుకుని ఒకతను వొచ్చి గోపాల్రావుపక్కన కూర్చున్నాడు తాపీగా సిగరెట్టు వెలిగించుకుని —

'ఈరైలు మద్రాసెప్పటికి వేరు తుంది?' అన్నాడు.

గోపాల్రావుకి అబ్బాయిని కాస్సేపేడిపించాలనిపించిందెందుకో తను వెళ్ళాల్సిన వూరు ఈరైలు వెడుతుందా లేదా అన్న అనుమానంతో—

'ఇది మద్రాసు వెళ్ళే బండేనాండీ?' అని అడుగటం సహజం. అలా అడిగే వాళ్ళు అమాయకులు. ఫాషన్‌బుల్‌గా వున్నామనుకునే యిందాకటి ఆయనలాంటి వాళ్ళు ఈ బండి మద్రాసు వెడుతుందా? యిప్పింటికి వెడుతుందంటి మద్రాసు?' అనడిగి తీర్చుకుంటారు. అంతేగానీ వాళ్ళకక్కడ అర్జంటు పనేం వుండి కాదు.

ఇతగాణ్ణి కాస్సేపేడిపిద్దామని—

'ఈ-బండి మద్రాసు వెళ్ళదనుకుంటా నండి. పూరీనాకా వెడుతుంది కాబోలు. ఎందుకయినా మంచిది ఆ బయటెవర్నన్నా అడగండి' అన్నాడు గోపాల్రావు.

సిగరెట్టు పెట్టె, అగ్గిపెట్టె మరిచిపోయి చేటోన్ వెలుగుతున్న సిగరెట్టుని చేబులో వేసుకుని సూట్‌కేస్తీసుకుని కంగారుగా పరిగెత్తాడతగాడు.

గీత యింకా నిద్రపోతూనే వుంది. ఈరైలుకీ, ఈ ప్లాట్‌ఫారానికీ వున్న అనుబంధం యేమిటో తెలియటం లేదు. ప్లాట్‌ఫారంని ఒకంతట విడిచేట్టు లేదు.

'ఏమిటబ్బా! ఇక్కడ పడేశాడిబండిని' అన్నాడు ఆవలిస్తూ గోపాల్రావు యివటు న్నాయన్ని చూస్తూ. ఆయనేం మాట్లాడకుండా నవ్వాడు. ఆ పక్కగా బీడీ కాల్చుకుంటూ పోతున్నాతను —

'ఎదర...' డౌనొస్తోంది' అన్నాడు అతనేదో నంబర్చెప్పి 'డౌన్' అన్నాడు.



న్యూఢిల్లీలో ఉంటున్న జె. ఆర్. సేన్ దంపతులకి కలిగిన బిడ్డ అమెరికా అధ్యక్షుడు నిక్సన్ పుట్టినరోజునే పుట్టటంచేత అతనికి వారు నిక్సన్ పేరుపెట్టారు. ఈసంగతి తెలుసుకున్న శ్రీ నిక్సన్ జన్మదినం కానుకగా తమ ఆటోగ్రాఫ్‌చేసిన ఫోటో ఒకటి పంపారు ఆఫోటోని భారత దేశంలోని అమెరికా రాయబారి శ్రీ కీటింగ్ సేన్ దంపతులకి అందజేసిన సందర్భంలో
[illegible]

# గీతోపదేశం

[illegible] బతికాడు రైళ్లల్లోనే రోజూ ప్రయాణాలుచేస్తూ బతికేమనిషి కాబోలు. అందుకే రైలు వెళ్లే వూరిపేరుతో రైలు వివరాలు చెప్పకుండా నంబర్లు చెపుతూ వుంటాడు. అవి మిగతావాళ్లకి అర్థం కావు. అయినా అలాగే చెప్తారు. కాని యిలా రైళ్లలో ప్రతిరోజూ ప్రయాణం చేస్తూ వాటిల్లో జీవించేవాళ్లల్లో ఒక సుగుణం వుంది. మిగతా వాళ్లమాదిరి సీట్లకోసం పాకులాడరు, పోట్లాడరు. బండి కదిలేటప్పుడు యెక్కి డోర్‌దగ్గరే నిలబడి ప్రయాణం చేస్తారు.

ఎదురుగా వచ్చేది అదేదో...'డౌన్' బండికాదని యింకో ఆతను వివరించాడు.

'అదా బండిగాదెహె...అది 'వెయ్యాల బండి' అన్నాడు. వాళ్లు చెప్పిందేవిటో అర్థంగాక గీతవైపు తిరిగాడు.

గీత యింకా నిద్ర నటిస్తూనే వుంది. తల బయటకుపెట్టి చూశాడు. ఇంకొకటి సూట్‌కేస్ పెద్దమనిషికి ఈరైలు మద్రాసెడుతుందని నిర్ధారణయి నట్టుంది, యింజనువైపు నుంచొస్తూ సీటుకోసం కాబోలు పెట్టెల్లోకి తొంగి చూస్తూ వస్తున్నాడు. గోపాల్రావు కిటికీ దగ్గరమూసి ఆ పెట్టెవైపు రాకుండా సైకెళ్లి పోయాడతగాడు.

'ఈయనకెవరో ఈ రైలెక్కడ కెడుతుందో చెప్పాల్నవుంది...ఆఁ... ఈయన యెవరో చెవితే వింటాడా? గార్డుచెప్పినా ఈయనకి నమ్మకం కుదర్దు. సరాసరి వెళ్లి యింజను డ్రయివర్నే అడి గొస్తున్నట్టున్నాడు' అనుకుని నవ్వు కున్నాడు.

గీతని నిద్దరలోంచి బయటకు లాగాలను కున్నాడు. 'ప్లాట్‌ఫారమ్మీదయింత కోలాహలంగావున్నా నిద్రపోతున్నట్టు నటిస్తోంది. ఇంకెలా లేపటం అనుకుంటున్న గోపాల్రావుకి యెదురుగా 'పాన్, బీడీ సిగరెట్టు' అమ్మేవాడు కనిపించాడు. ఫ్లాట్ ఫారమ్మీద అమ్మే వాళ్లందరిలో ఈ 'సిగరెట్టు, బీడీ' అమ్మేవాళ్లకి యెక్కువ గొంతుంటుందెందుకనో.

'ఏయ్...సిగరెట్లబ్బీ! ఇటొచ్చి మా గీతని లేపు' అన్నాడు గోపాల్రావు కిటికీ దగ్గరకొచ్చి 'పాన్, బీడీ, సిగరెట్' అంటూ అరిచాడతగాడు. గీత వులిక్కిపడి లేచింది.

'ఏవిటండీ ఆ అరుపు?' అంది ఆవలిస్తూ.

'ఆ పక్క పట్నాలమించో డీజిలింజ నెళ్లిందిలే' అని గోపాల్రావొక సిగరెట్టు కొనుక్కున్నాడు.

'అబ్బ...మళ్లీ మొదలెట్టారు వారం రోజుల్నించీ లేదు ... పారెయ్యండి' అని సిగరెట్టు లాక్కుని బయట పారేసింది.

'గీతా! నీయిష్టం వచ్చినట్టు ప్రవర్తించకు. ఇంతవరకూ నీకు వుపదేశం చెయ్యకపోవటం నా పొరపాటు... మొగుడి దగ్గర్నుంచి సిగరెట్టు లాక్కుని బయటకు పారేస్తావ్?! చుట్టూ వున్నవాళ్లు యేమన్నా అనుకుంటారన్న జ్ఞానం లేదూ...అదీగాక యింక నాకూ, సుబ్బారావుకి తేడా యేమిటి?... దిసీజ్ ఫైనల్ వార్నింగ్' ... గోపాల్రావుకి విజంగానే కోపం వచ్చింది.

'నీ టిక్కెట్టు తీసేసుకుని రైలు దిగేసి టాక్సీ వేసుకుని వెనక్కెళ్లి పోతాను, జాగర్త' అని టిక్కెట్టు చేతు కుంటూ రైలు కదిలేంతవరకూ గడిపాడు.

'వచ్చే స్టేషన్లో దిగేస్తాను' అని భయపెట్టి గీతకు దూరంగా జరిగి కూర్చున్నాడు.

గీత కళ్లవెంట నీళ్లు తెప్పించింది.

'ఊఁ...ఏడవకు. నే చెప్పినట్టు వింటే, నే చెప్పినట్టువుంటే దిగిపోను ... ఆఁ... భగవద్గీతలో మెయిన్‌పాయింటేమిటో తెల్సా?'

'ఊహుఁ...' అని తలడ్డంగా ఆడించి 'చెప్పండి' అంది.

'అది ... అలా బుద్ధిగా అడిగి వినాలి. [illegible]





నా టేబుల్ ను ఎప్పుడూ చాలా శుభ్రంగ ఉంచుకుంటానోయ్! దటీజ్ మై హాబిట్!!

సంగతి చెపుతూ నీ పక్కనే వుంటాను... ఆ ... భగవద్గీతలో మెయిన్‌పాయింటేమిటంటే...' అని చెపుతూండగా.

'ఎక్స్క్యూజ్‌మీ' అంటూ ఒక శాల్తీ గోపాల్రావు పక్కనొచ్చి కూర్చుంది. రైలు కదిలిందగ్గర్నుంచీ గేటుదగ్గరే నిలబడ్డాడులా వుంది. ఇప్పుడొచ్చి గోపాల్రావు దగ్గర కూర్చున్నాడు.

అతగాడి జుట్టంతా దుబ్బులా పెరిగింది. తైల సంస్కారానికా జుట్టెప్పుడో తిలోదకాలిచ్చినట్టుంది. హెయిర్ కటింగ్ సెలూన్‌కి గత ఏడాదిలో ఎప్పుడూ వెళ్లినట్టు లేదతగాడు. చెంపలమీద సగం వరకూ మగ చెంపలు పెంచాడు. అతగాడు వేసుకుంది టైట్ పాంటేమో ననుకున్నాడు గోపాల్రావు. కానీ అతగాడి పంట్లాం నడుం దగ్గర్నుంచి మోకాళ్లవరకూ టైట్‌గానే వుంది. కానీ మోకాళ్ల దగ్గర్నుంచి పైజమా మాదిరి వేళ్లాడ్తోంది. ఆ జుట్టూ, ఆ అతగాడి డ్రస్సూ... అన్నిటితో అతగాడి అవతారం చాలా చిదరగా వుంది.

'అమెరికానుంచి తిరిగొచ్చినట్టున్నారు' అన్నాడు గోపాల్రావతగాడి వైపు తిరిగి.

'తిరిగి రాలేదు. వెకేషన్‌కి వచ్చియున్నాను. తిరిగి అమెరికా వెళ్లిపోవాలి' అన్నాడు పైపు వెలిగిస్తూ.

'బతికించావ్! తిరిగి వెడతావు గదా' అన్నాడు గోపాల్రావు.

అతగాడి పంట్లాం వంకే చూస్తూ కూర్చున్నాడు గోపాల్రావు. గోపాల్రావు స్నేహితుల బలవంతం మీద రెండేళ్లనాడు టైట్ పాంటుల్లోకి దిగాడు. అంతకు మునుపు క్రింది భాగం వెడల్పు ఇరవై నాలుగంగుళాలుండేది. స్నేహితుడొకడు గోపాల్రావుకి చివాట్లు పెట్టి—

'ఇంతవరకూ బట్టల మిల్లుల్ని పోషించింది చాలు. పదిహేనంగుళాలు పెట్టించుకో' అని. టైలర్తో—

'టైలరూ! పదిహేనంగుళాలు పెట్టు. ఫోల్డ్సు వద్దు' అని అతగాడే చెప్పాడు.

'బాబ్బాబు! ఫ్రెండూ! ఒక్క తడవ అంతగా మార్చే లాభం లేదు. పదహారంగుళాలు పెట్టించిప్పుడు. ఫోల్డ్సు కూడా వుంచు, నీ కాళ్లు పట్టుకుంటాను. ఆ పనిప్పుడే చేస్తాను. టైట్‌పాంటొచ్చాక వంగటం వీలవుతుందో లేదో... ఈ తడవ


తెలుగు సాహిత్యంలో ఆణిముత్యాలు
(పాఠకులకు తగ్గింపు ధరలతో)
కె.శే. శారద నవలలు:
మంచీ-చెడూ ....... రు. 4-00
అపస్వరాలు ....... రు. 6-00
పైరెండు నవలలు ఆంధ్ర సచిత్ర వార పత్రికలో సీరియల్‌గా పరిచయమై, పాఠకులలో గొప్ప సంచలనాన్ని కలిగించి, రచయితకు తెలుగు సాహిత్యంలో గణనీయమైన ఖ్యాతి నార్జించి పెట్టిన రచనలు!
శ్రీ విశ్వనాథ సత్యనారాయణ గారి నవల:
మిహిరకులుడు ....... రు. 5-00
'ఆంధ్రప్రదేశ్' పత్రికలో సీరియల్‌గా పరిచయమై, తెలుగు సాహితీపరుల ప్రశంసల నందిన చారిత్రాత్మక నవల
* పై మూడు నవలలు ఒకేసారి తెప్పించుకొనిన పోస్టేజి ఉచితం!
బృందావన్ పబ్లిషింగ్ హౌస్, తెనాలి-2



హమేషా హుషారుగావుండేవారికి
టాన్‌టెక్స్
నాణ్యమైన లో ఉడుపులు





బనియన్‌లు, వెస్ట్‌లు, అండర్ పాంట్‌లు.



పనిచేసేటప్పుడు,
ప్రయాణించేటప్పుడు,
ఆడుకొనేటప్పుడు లేదా ఇంట్లో
వున్నప్పుడు టాన్‌టెక్స్‌లో
ఉడుపులు వేసుకోండి!
బనియన్లు, వెస్ట్‌లు,
అండర్ పాంట్‌లు
అనేక సైజులలో తెలుపుచేసినవి,
తెలుపుజేయనటువి కూడా
లభ్యంకాగలవు. అతి శ్రేష్ఠమైన
ఈజిప్షియన్ నూలుతో
తయారుచేయబడినందున
ఇవి అతి తెల్లగావుండి,
మేలిరకమై అతుకుకున్నట్టు
సరిపోగలవు. అలా
వెడల్పుచేసి, ఇలా దూరిపోండి.
ఒకసారి టాన్‌టెక్స్
లోఉడుపులు వాడితే
సర్వదా టాన్‌టెక్స్‌నే
కోరుతారు. నేడే టాన్‌టెక్స్
లోఉడుపులు కొనండి.

హోల్‌సెల్లింగ్ ఏజెంట్లు:
టి.టి. కృష్ణమాచారి అండ్
కంపెనీ మద్రాసు.
పెద్ద షాపు లన్నింటిలో లభ్యం.

కోళ్ళ షాప్‌కి తెచ్చానండి నువ్వు చెప్పి నట్టే చేశాను' అని మొత్తుకుని కళ్ళొత్తుకున్నాడు గోపాలరావు. ఆ తర్వాత గాధి పుత్రుడు విశ్వామిత్రుడిలా వెంట బడి పదిహేసంగుళాలకి దింపాడు.

ఇప్పుడే పక్కన చీరగొడుతున్నతని కేసి యిలా చూసి కుట్టించుకోమంటే మాత్రం చచ్చినా కుట్టించుకోనని ప్రతిజ్ఞ చేశాడు గోపాలరావు.

ఉన్నట్టుండి పక్కనున్న జుట్టతను—

'హా... హనీమూన్?!...యా' అని పైపుతో చెంపల మీదున్న జుట్టుని గోక్కాడు.

'వివాహ ఎన్గేజ్మెంట్ హనీమూన్ ట్రిప్' విల దైలాగులంతో దిగిపోయాడు.

'తంత్రాన్ని...అమెరికాలో మాట్లాడినట్టే ఇక్కడ కూడా మాట్లాడితే' మెల్లిగా అన్నాడు గోపాలరావు.

'ఏమిటండీ! నాడలా సిగ్గూ యెగ్గూ లేకుండా ప్రయివేట్ యాఫెర్సు గురించి మాట్లాడితే నవ్వుతున్నారు' అంది కోపంగా గీత.

'ఏం చేస్తాడు గనా యేం చెయ్యను. పెళ్ళైతే వాడిక్కూడా వుపదేశం చేసే వాళ్ళ్ ... వరి అంగాద్యంగ తొడిలెయ్

# గీతోపదేశం

'...నీ కివ్వాల్సిన వుపదేశం సంగతేమిటి?'

'చెప్పండి' అంది గీత బెంచీమీద కాళ్ళు మడత పెట్టు కూర్చుని గోపాలావు చెప్పటం మొదలెట్టాడు:

'శ్రీ కృష్ణ భగవానుడు అర్జునుడితో యేమన్నాడు: 'అర్జునా! ఇదంతా నువ్వు చేస్తున్నావని భ్రమపడుతున్నావ్! కాదు. చేసేది నేను, చేయించేది నేను. నువ్వు నిమిత్తమాత్రుడివి. నేనే విశ్వానికంతటికీ భర్తని. భర్త చెప్పినట్టు భార్య యెలా వినాలో అలాగే నువ్వు...' యిక్కడ ఆపి మళ్ళీ రిపీట్ చేశాడు గోపాలరావు...

'ఏమన్నాడూ? ... భర్త చెప్పినట్టు భార్య యెలా వినాలో అలాగే నువ్వు నేను చెప్పినట్టు వినాలి. ఇది రూలు. గుర్తుంచుకో.'

'మీరు చెప్పింది నిజమే. కాని భార్య భర్తమీద ప్రేమతో కొన్ని పనులు తనంతట తనే చేస్తుంది. అక్కడ రూలుని పట్టుకు కూర్చోవటం ముఖ్యమా? ఇద్దరి మధ్యనున్న అనురాగం ముఖ్యమా? ఇందాక మీ సిగరెట్టు లాక్కుని పారేశానంటే మీ ఆరోగ్యం గురించిన బెంగవల్లే కదా.



వేల్స్ రాకుమారుడు రాకుమార్తె 'అన్నె'తో మొదటిసారి అమెరికాను దర్శించినప్పటి చిత్రం.

అక్కడ మీరు చెప్పిన రూల్ ముఖ్యమా? చెప్పండి...అందుకే కొంచెం పట్టూ— విడుపూ వుండాలి రూల్లో ... యేమంటారు?'

'అఫ్‌కోర్సు...అదెప్పుడూ వుంటుంది. అది గ్రహించాను కాబట్టే యిందాక నువ్వు సిగరెట్టు పారేసినా రైలు దిగి పోతానని బెదిరించాను గానీ దిగిపోలేదు ... అందుకనే నీ అంతట నువ్వు కొన్ని పను లేసినా ఈ రూల్నికూడా గుర్తుంచు కోవాలి' అంటూ సీట్లో వెనక్కి వాలాడు గోపాలావు.

'కాఫీని మంచినీళ్ళు తెస్తారా? ... దాహంగా వుంది' అంది. వాటర్‌బాటిల్ పట్టుకుని క్రిందికి దిగాడు గోపాలరావు... పంపుదగ్గర నీళ్ళు పట్టుకుంటూ తన కంపార్టుమెంటు వైపు చూశాడు. ఎవరో అమ్మాయి రాత్రికూడా కూలింగ్‌గ్లాసెస్ పెట్టుకుని కూర్చుంది!

'అరే ... మా కంపార్టుమెంటులోనే యెవరో బ్యూటీవుందే' అనుకుంటూ పరిగెత్తుకొచ్చి బాటిల్ గీతకిచ్చి చుట్టు పక్కల కిటికీలగుండా చూడసాగాడు.

'ఏమిటి చూస్తున్నారు?' అంటూ గోపాలావు పెట్టుకునే కూలింగ్లాసెస్ మళ్ళీ పెట్టుకుంది గీత.

'హో...నువ్వేనా—అవలాగే వుంచుకో... నా కన్నా రేర్లదది.'

'అబ్బే...నాదిమీది. మీరు పెట్టు కోవాలి. నాకు లేడీస్ కూలింగ్ గ్లాసెస్ కొనండి' అన్నది.

('ఒరేయ్' ఎఫ్రాన్! ఉపదేశం చెయ్యటంవల్ల లాభం యిది. మీ ఆవిడ మాదిరికాకుండా మా గీత నేను పెట్టు కోకుండా తను కూలింగ్‌గ్లాసెస్ పెట్టు కోదుట, తెల్సా' అనుకున్నాడు గోపాలావు. సుబ్బారావుకి గ్లాసెస్ యిష్టం లేకే పెట్టుకోలేదేమోనన్న అనుమానం గోపాలావుకి ఒక్కక్షణంవచ్చి మాయ మయ్యింది.)

గోపాలావు మద్రాసు చేరంగానే గీతకి కూలింగ్‌గ్లాసెస్ కొన్నాడు.

'ఏమండీ!...మీరుకూడా వినాయకచవితి నాటిదాకా మా యింట్లో నే వుండండి. మన పెళ్ళయ్యాక వచ్చే మొదటిపండుగ యిదే' అంది.

'నవ్వుతాడెవరన్నా?... మీ వాళ్లెవరన్నా వుత్తరం రాశారా రమ్మని? అయినా అల్లుళ్లు సంక్రాంతికి, దసరాకి వస్తారు గానీ దీనికి రారు. అదీగాక మీ వాళ్లు వుత్తరం రాయలేదు. అది ముఖ్యం!' అన్నాడు.

'ఎక్కడికని రాస్తారండి? మనమేమో 'వూళ్లు తిరుగుతున్నాం...నేనొక్కర్తినీ వెళ్లలేను. మీరూ రండి' అంది.

'ఇది రిక్వెస్టా? ఉపదేశంలాంటి ఆర్డరా?'

'అబ్బే...రిక్వెస్టు సార్... కొన్నాళ్లాగాక ఆర్డర్లు' అంది గీత.

'అదీ..ఆడవాళ్లు రిక్వెస్టు చెయ్యాలి.. మగవాళ్లు ఆర్డర్చెయ్యాలి. తెలిసిందా?' అన్నాడు.

ఇంటికెళ్లంగానే గోపాలావు లావుపాటి అత్తగారు—

'ఎలాగో వచ్చావ్గా నాయనా! రేపా పండగయ్యాక వెడుదువుగాని' అంది.

'ఇదేం మనిషి ... మర్యాద తెలీదు... యిప్పుడు చెప్పినమాట రిక్వెస్టా?...' అన్నట్టు గీత వంక చూశాడు.

'రిక్వెస్టుసార్...పెద్దాళ్ల రిక్వెస్టు ఇలానేవుంటుంది'అన్నట్టుతలూపినవ్వింది.

'హోహో... అలాగా' అనుకుని గోపాలావు కుర్చీలో కూర్చున్నాడు. గోపాలావుకి కాస్సేపయ్యాక సుబ్బారావు గుర్తొచ్చాడు.

కానీ సుబ్బారావులో కొన్నికి దండాలు పెట్టే వీక్నెస్ వక్కటే యిప్పుడు గోపాలావుకి గుర్తొచ్చింది.

'వాడిలో యింకేదో వీక్నెస్ వుందనే వాళ్లే...ఏమిటబ్బా అది?' అని ఆలోచించిన గోపాలావుకి అదేమిటో యెంత సేపటికీ గుర్తుకు రానేలేదు.

పెళ్లయ్యేంతవరకూ ప్రతిమగవాడికీ పెళ్లయిన ప్రతివాడూ భార్యా విధేయుడే మోనన్న వుద్దేశ్యం వుంటుంది. ఆ వుద్దేశ్యం పెళ్లయ్యేంతవరకే వుంటుంది.

ఓం! తత్! సత్!



# సుఖ జీవిత సేవ

"సిద్ధ వైద్య మహిమ"

సిద్ధుల సాటిలేని కీర్తికి ఒక తార్కాణము

కే. టి. కృష్ణమూర్తి ఆచ్చారి గారి

## 'మేల్ మాయిల్ మందు'

(Regd)

దీర్ఘకాల చర్మరోగములకు చక్కని నివారిణి

నల్లరంగు, ఎర్రరంగు పొడలు, దద్దులు, పొట్లు, గజ్జి (చర్మ సంబంధము) పొడలు గల చోట్లలో తిమిర్లు, సూదితో పొడిచినప్పుడు నొప్పి లేకుండుట, నిప్పువడి బొబ్బలు గలిగినా తెలియకుండుట, దుర్నీరు సర్వ అవయవములందు వ్యాపించి, రక్తములో కలిసి మత్తు కలుగజేయుట, (నరముల సంబంధము) చేతి వ్రేళ్లు ముడుచుకొనుట, బొబ్బలు లేచుట, ముక్కు బంధవములు, పాదము నందు పల్లపు పుండ్లు ఏర్పడుట, కాలుచేతులు వ్రేళ్ళు తగ్గుట, ముక్కు సొట్టపడుట. చూచుటకు విసుగు పుట్టించు రణములు (అస్థి సంబంధము) వీటికి చక్కని నివారిణి.

1 మండలం (40 రోజులు) నూనె, లేహ్యము రు. 12/- తపాల ఖర్చు రు. 3-00

8 ఔన్సుల శ్రీ పరమాత్మ తైలం రు.6/- తపాల ఖర్చు రు. 2/-

సిద్ధ డాక్టర్

### కే. టి. కృష్ణమూర్తి ఆచ్చారి & సన్సు

*5/22, మేల్ మాయిల్ P.O., (N.A. Dt.)*

## ఇంప్కాప్స్లో సమస్తమూ యంత్రాలచే నిర్వహించబడుతున్నది

దేశీయ వైద్యులు కొందరుచేత 1944వ సంవత్సరంలోనే సహకార పద్ధతుంపైన ఒక ఫార్మశీని స్థాపించారు. నికార్సయిన ఆయుర్వేద, సిద్ధ, యునాని మందులను తయారుచేయడం, దేశీయ ఓషధులలో పరిశోధనలు సాగించడం, ప్రాచీన భిషగ్వరుల సూత్రాలను ప్రామాణికం చేయడం ఈ సంస్థ లక్ష్యాలు. భవిష్యత్తుపైన పరిపూర్ణ విశ్వాసంతో పురోగమించి, ఇప్పుడు పూర్తిగా ఆధునాతన పద్ధతులపై యంత్రాలలోనే మందులను తయారు చేయడం సాధించి, ప్రజలకు సేవ జేయడానికి అర్హత సంపాదించుకున్నాము ప్రజలను ఆరోగ్యవంతులను గాను, శక్తిమంతులనుగాను చేసి, దేశాన్ని దివ్యవం చేయడానికి ఇంప్కాప్స్ సహాయపడుతున్నది.

కాగా ఇంప్కాప్స్ నికార్సయిన ఆయుర్వేద, సిద్ధ, యునానీ మందులకు పెట్టినది పేరు



IMPCOPS

ది ఇండియన్ మెడికల్ ప్రాక్టీషనర్స్ కో-ఆపరేటివ్ ఫార్మశీ & స్టోర్స్ లిమ్.,
లాటిస్ బ్రిడ్జ్ రోడ్, అడయార్, మద్రాసు-20
పెద్ద కెమిస్టులవద్ద, పెద్ద మందుల దుకాణాలలోను లభ్యం కాగలవు.

ఇతర ఆఫీసులు: తాడేపల్లి పోస్టు, గుంటూరు జిల్లా, ఆంధ్ర ప్రదేశ్
20/320.ఏ. పెదిభొట్లవారి వీధి, గవర్నరుపేట, విజయవాడ-2
19 వైశ్య హాస్టల్ బిల్డింగ్స్, వీర సావర్కర్ రోడ్డు, హైదరాబాదు-27